05ATP02_05ATP02.qxd 02-02-2026 PM 10:35 Page 1



## వికసిత్ భారత్ జీ రామ్ జీపై అవగాహన



కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రతాప్‌రెడ్డి

**తాడిపత్రిటౌన్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

భారతీయ జనతా పార్టీ మాజీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రంగనాథరెడ్డి ఆధ్వర్యంలో తాడిపత్రి మండలం సజ్జలదిన్నె గ్రామంలో సోమవారం వికసిత్ భారత్ జీ రామ్ జీ, బడ్జెట్ విశ్లేషణపై ప్రజలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర లీగల్‌సెల్ కన్వీనర్ పీవీ ప్రతాపరెడ్డి, భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మైదుకూరు ఆంజనేయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికసిత్ భారత్ లక్ష్యంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామాన్ పార్లమెంటులో 9వ సారి ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ యువతకు, రైతు లకు, పేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. అలాగే ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రవేశపెట్టిన వికసిత్ భారత్ జీ రామ్ జీ ఎంతో ప్రతిష్టాత్మక మైనదని ఈ పథకం ద్వారా గ్రామాలలో ఉన్నటువంటి ఉపాధి హామీ శ్రామి కులకు, రైతులకు ఎంతో ఉపయోగకరమని, ముఖ్యంగా ఈ పథకం ద్వారా గ్రామాలలో మౌళిక వసతులు కల్పించుకోవచ్చని వారు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కేశవరెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, భారతీయ జనతా పార్టీ తాడిపత్రి రూరల్ అధ్యక్షులు శేషానందరెడ్డి, గ్రామ ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## జీ రామ్ జీ చట్టాన్ని రద్దు చేసి పాత చట్టాన్ని కొనసాగించాలి



కరపత్రాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

**పుట్లూరు, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

ఉపాధి కూలీలకు నష్టం కలిగించే జీ రామ్ జీ చట్టాన్ని రద్దు చేసి పాత చట్టాన్ని కొనసాగించాలని సిపిఐ, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గ్రామాల్లో సోమవారం చింతకుంట గ్రామంలో కరపత్రాలు పంచుతూ ప్రచారం చేశారు. మండల సహాయ కార్యదర్శి బాలు అధ్యక్షతన ఈ కార్యక్రమం చేపట్టారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి పెద్దయ్య మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో గ్రామీణ కష్టజీవుల బతుకులకు ఎంతో మేలు చేసిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దుచేసి సందిగ్ధంలో పడేసిందన్నారు. దేశవ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీలు వ్యవసాయ కార్మిక సంఘాలు పోరాటాలతో "పనైనా చూపండి తిండైనా పెట్టండి" అనే నినాదంతో పోరాటాలు చేసిన సందర్భంగా 2004లో వామపక్ష పార్టీల భాగస్వామ్యంతో అధికారంలోకి వచ్చిన యూపీఏ ప్రభుత్వం గ్రామీణ పేదల వలసలు వెళ్లకుండా, ఉన్న గ్రామాలలోనే పనులు కల్పించాలని పార్లమెంటులో వామపక్ష పార్టీలు ఎంపిల కృషితో ఈపీఏఫ్ ప్రభుత్వం జాతీయ సలహా మండలి ఏర్పాటు చేసి గ్రామీణ ఉపాధి చట్టం ముసాయిదాను రూపొందించమని కోరిందన్నారు. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ నివేదించడంతో అందులో అనేకమంది ప్రముఖులు, పార్లమెంట్ సభ్యులు ఐఏఎస్ అధికారులతో ఈ చట్టాన్ని సమగ్రంగా చర్చించి స్వల్ప మార్పు చేసి చట్టాన్ని రూపొందించడం జరిగిందన్నారు. ప్రస్తుత బిజెపి ప్రభుత్వం జీ రామ్ జీ చట్టాన్ని రద్దు చేసి పాత చట్టాన్ని కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు.

## భక్తులకు అన్నదానం



భోజనం వడ్డిస్తున్న దృశ్యం

**పుట్లూరు, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం సమీపంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద సోమవారం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గత 120 సోమవారాలుగా దాతల సహకారంతో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఆలయం అభివృద్ధి చేయడానికి గాను ప్రతి సోమవారం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరుగుతోందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాతలు ఆర్.ఓబులేసు, భారతీయ జనతాపార్టీ అసెంబ్లీ ఎక్స్ కో కన్వీనర్ కుందూ శ్రీనివాసులరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

## వెండిముఖ కవచాలంకరణలో శ్రీబుగ్గరామలింగేశ్వరుడు

**తాడిపత్రిటౌన్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**



తాడిపత్రి పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి సోమవారం వెండిముఖ కవచాలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. మాఘమాసం పురస్కరించుకుని ఉదయం ఆలయ అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మలు స్వామివారికి పంచామృతాభిషేకాలు నిర్వహించి వివిధ రకాల పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించారు. అదేవిధంగా శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారిని అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మలు వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామికి, నవగ్రహాలకు అర్చకులు నందుస్వామి, రామకృష్ణశర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చంద్రమోహన్‌నాయుడు, కమిటీ సభ్యులు చవ్వా రంగనాథరెడ్డి, సిబ్బంది విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## 5న శ్రీశివసాయిమందిరంలో సంకటహర చతుర్థి వేడుకలు

**తాడిపత్రిటౌన్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

తాడిపత్రి పట్టణంలోని సంజీవనగర్ 5వ రోడ్డులో వెలసిన శ్రీశివసాయిమందిరంలోని శ్రీవరసిద్ధివినాయకస్వామి దేవాలయంలో ఈనెల 5వతేదీ గురువారం సాయంత్రం 6 గంటలకు సంకటహర చతుర్థి వేడుకలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు మారుతిప్రసాద్‌శర్మ తెలిపారు. ఇందులో భాగంగా గణపతికి అభిషేకాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నారు. కావునా భక్తులు విరివిగా పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి శ్రీవరసిద్ధి వినాయకస్వామి అపార కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

## ఆసుపత్రిపై దాడిని ఖండిస్తూ నిరసన తెలిపిన ప్రైవేటు డాక్టర్లు

**-సంఘీభావం తెలిపిన మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి**




ర్యాలీ చేస్తున్న డాక్టర్లు

**తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

తాడిపత్రి పట్టణంలోని సిబి రోడ్డులో వున్న కాంచాని ఆసుపత్రిపై దాడి చేయడాన్ని ఖండిస్తూ సోమవారం ప్రైవేటు డాక్టర్లు పట్టణంలో ర్యాలీ చేపట్టి నిరసన తెలిపారు. వివరాలు ఇలా వున్నాయి. తాడిపత్రి మండలం అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన వీరభద్రయ్య అనే వ్యక్తి అనారోగ్యంతో కాంచాని ఆసుపత్రిలో చేరాడు. అయితే చికిత్స పొందుతూ మృతి చెందగా డాక్టర్ నిర్లక్ష్యం కారణంగానే వీరభద్రయ్య మృతి చెందాడని మృతుని బంధువులు ఆసుపత్రిలోని దాదాపు 20 లక్షల రూపాయల విలువ చేసే పరికరాలను ధ్వంసం చేయడాన్ని ప్రైవేటు డాక్టర్లు తీవ్రంగా ఖండిస్తూ నిరసన తెలిపారు. ఒకవేళ నిర్లక్ష్యం తదితర కారణాలుంటే పోలీసులు, న్యాయ వ్యవస్థల ద్వారా న్యాయం పొందాలే గాని ఇలా భీభత్సం సృష్టించి వైద్య సిబ్బందిని భయాందోళనకు గురిచేసి లైఫ్ సేవింగ్ పరికరాలను ధ్వంసం చేస్తే సామాన్య ప్రజల ఆరోగ్య పరిరక్షణ ఏలా సాధ్యమని అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ మురళీధర్‌రెడ్డి ప్రశ్నించారు. తాడిపత్రి లాంటి ప్రాంతాల్లో అత్యాధునిక పరికరాలతో రోగులు సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా డాక్టర్లు వైద్యసేవలు అందిస్తుంటే ఆసుపత్రులపై ఇలాంటి దాడులకు పాల్పడడం దారుణమన్నారు. అంబేద్కర్ సర్కిల్ నుండి పోలీస్‌స్టేషన్ వరకు ర్యాలీ చేస్తున్న డాక్టర్లకు మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ ప్రధాన కార్యదర్శి డాక్టర్ థామస్‌రెడ్డి, ట్రెజరర్ డాక్టర్ ప్రదీప్‌రెడ్డిలతో పాటు డాక్టర్లు భాస్కర్, బివి ప్రసాద్, సూర్యప్రకాష్, శ్రీకర్‌రెడ్డి, రామకేశవరెడ్డి, సుధాకర్, రవి, సుధాకర్, సుధీర్, సతీష్, ఉమాదేవి, నాగలక్ష్మి, శరణ్య తదితరులతో పాటు ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్, డెంటల్ డాక్టర్స్ అసోసియేషన్, మెడికల్ షాప్ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

### ఆసుపత్రులపై దాడులు చేస్తే ఉపేక్షించం - మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి :



సంఘీభావం తెలుపుతున్న జె.సి ప్రభాకర్‌రెడ్డి

తాడిపత్రిలో ప్రైవేటు ఆసుపత్రులపై దాడులు చేస్తే ఉపేక్షించబోమని మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి హెచ్చరించారు. కాంచాని ఆసుపత్రిపై దాడిని ఖండిస్తూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన ర్యాలీకి జె.సి ప్రభాకర్‌రెడ్డి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాడిపత్రిలో ప్రైవేటు ఆసుపత్రులు ఏర్పాటు చేసుకున్న వారంతా బయట ప్రాంతాల నుండి వస్తున్నారని వారికి ఇబ్బంది కలగకుండా చూడడం మన బాధ్యతన్నారు. పెద్ద పెద్ద జబ్బులకు అనంతపురం, కర్నూల్, తదితర నగరాలకు వెళ్లకుండా ఆధునాతన వైద్య పరికరాలతో తాడిపత్రిలోనే డాక్టర్లు వైద్యం అందిస్తున్నారని అటువంటి వారిపై దాడులు చేయకుండా ప్రజలు సహకరించాలని జె.సి పేర్కొన్నారు.

## హెల్మెట్ ధరించిన ద్విచక్రవాహన చోదకున్ని అభినందించిన ఎస్ఐ

**పెద్దవడుగూరు, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**



హెల్మెట్ ధరించిన వ్యక్తిని అభినందిస్తున్న ఎస్ఐ

పెద్దవడగూరు పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎన్‌హెచ్ 44కు సమీపంలో ఉన్న భారత్ పెట్రోల్ బంక్ వద్ద హెల్మెట్ ధరించిన ద్విచక్ర వాహన చోదకున్ని ఎస్ఐ ఆంజ నేయులు సోమవారం అభినం దించారు. జిల్లా ఎస్పి జగదీష్ ఆదేశాల మేరకు జిల్లాలో ఫిబ్రవరి 1 నుండి "నో హెల్మెట్ - నో పెట్రోల్" అనే విధానం అమలులోకి వచ్చింది. ఈ కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రతను పెంపొందించడం, హెల్మెట్ ధారణపై అవగాహన కల్పించడం లక్ష్యమన్నారు. ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణించాలని ఎస్ఐ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## స్పర్శ కార్యక్రమం పై అవగాహన




అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**గాండ్లపెంట ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బైరెడ్డిపల్లి మరియు చిన్నక్క గారి పల్లి నందు వర్షా కార్యక్రమం పై అవగాహన కార్యక్రమాన్ని వైద్యాధికారి బాబా ఫక్రుద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో కుష్టి వ్యాధి పై అవగాహన కల్పించి వ్యాధి లక్షణాలు తెల్ల రాగిరంగులో స్పర్శ లేని మచ్చలు కాళ్ల చేతులు తిమ్మిర్లు పట్టడం అలాంటి లక్షణాలు ఉంటే దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంప్రదించి వ్యాధి లక్షణాలను ప్రాథమిక దశలోనే గుర్తించి వైద్య సేవలు తీసుకుంటే ఆరు నెలలలో పూర్తిగా నయం అవుతుందని తెలియజేశారు ప్రజల ఆరోగ్యవంతమైన జీవనం సాగించాలని పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల శుభ్రత పాటించాలని కాలా నువ్వు రంగా వ్యాధుల పట్ల జాగ్రత్త వహించి పౌష్టికాహారం తీసుకోవడం వలన సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని తెలియపరచడమైనది ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## రేపు విద్యుత్ సమస్యల పరిష్కారంపై విద్యుత్ అదాలత్

**కదిరి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**



విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కృష్ణదేవ

దీర్ఘకాలికంగా పరిష్కారం కాని విద్యుత్ సమస్యల పరిష్కారానికి రేపు (ఫిబ్రవరి4)న పట్టణ సబ్ స్టేషన్ ఆవరణలో విద్యుత్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.కృష్ణదేవ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. కదిరి సబ్ డివిజన్ పరిధిలోని వినియోగదారులు మీటర్లు, బిల్లులు, సేవల్లో లోపాలు ఇతర విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం నేరుగా లిఖిత పూర్వకంగా పూర్తి సమాచారంతో అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఆ సమస్యను పరిష్కారం పొంద వచ్చన్నారు. ఈ కార్యక్రమానికి చైర్‌పర్సన్ వి.శ్రీనివాస, ఆంజినేయస్వామి (రిటైర్డ్ న్యాయమూర్తి) ఆర్థిక సభ్యులు మధుకుమార్, సాంకేతిక సభ్యులు శ్రీనివాస్‌బాబు, స్వాతంత్ర్య సభ్యులు విజయలక్ష్మి, హాజరవుతున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కృష్ణదేవ తెలిపారు.

## ఉత్తమ సేవా అవార్డు గ్రహితలకు సన్మానం



అవార్డు గ్రహీతలకు పూలమాలలతో సన్మానించిన కార్యాలయ సిబ్బంది

**నల్లచెరువు ఫిబ్రవరి :2 ప్రభాత వార్త**

77వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని జిల్లా అధికారుల నుండి ఉత్తమ సేవకు ప్రశంసాపత్రాలు అందుకున్న ఎం ఈఓ తిరుపాల్ నాయక్, ఏపీ ఓ మంజునాథ్, ఈసి సుబ్బారెడ్డిని అధికారులకు స్థానిక మండల అభివృద్ధి కార్యాలయం నందు మంగళవారం ఎంపీపీ రమణా రెడ్డి, ఎంపిడిఓ అశోక్ కుమార్ రెడ్డి, ఆధ్వర్యంలో మండల అధికారులు పూల మాలలు, శాలువాతో సన్మానం చేసి మిఠాయి తినిపించి అభినందనలు. ఈ కార్యక్రమం లో ఏవో అశోక్ కుమార్ రెడ్డి, ఈఓ ఆర్డీ బాబు రావు, సిహెచ్ఓ సుధాకర, వ్యవసాయ అధికారి లక్ష్మి ప్రియ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ కవిత, టి ఏ రమేష్,. స్వచ్ఛభారత్ మండల రిసోర్సు విశ్వేశ్వర , ఉపాధి సిబ్బంది, ఎండిఓ ఆఫీస్ సిబ్బంది, నాయకులు వైస్ ఎంపీపీ నారాయణస్వామి, సతీష్ చౌదరి, దేవేంద్ర గౌడ్, సోమ్లా నాయక్ , నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి పరామర్శ



కుటుంబ సభ్యులను ఓదార్చుతున్న హెచ్ఎం విజయమ్మ

**ఓబుళదేవరచెరువు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త**

మండల పరిధిలోని గౌనిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవతరగతి చదువుతూ అనారోగ్య కారణంగా మృతి చెందిన విద్యార్థి మేష్ చరణ్‌కుమార్‌ను ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయమ్మ విద్యార్థి కుటుంబాన్ని పరామర్శించారు. సోమవారం ప్రధానోపాధ్యాయురాలు విజయమ్మ మృతి చెందిన విద్యార్థి స్వగ్రామం లింగాలవారిపల్లికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చి పాఠశాల తరుపున రూ 10 వేలు ఆర్థిక సాయం అందించారు. కుమారుడు అకాలమరణం చెందడం చాలా బాధాకరం అని, ఆ బిడ్డను మరచిపోవడానికి దేవుడు ఆ కుటుంబానికి మనోధైర్యాని ్న ప్రసాదించాలని ప్రధానోపాధ్యాయురాలు ఈ సందర్భంగా దేవున్ని వేడుకున్నారు.

## శివాలయానికి పంచలోహ త్రిశూలం

**- భక్తిని చాటుకున్న వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు**



అర్చకులు మురళీ స్వామికి త్రిశూలం అందచేస్తున్న కమిటీ సభ్యులు

**ఓబుళదేవరచెరువు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలోని శివాలయానికి వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు సోమవారం పంచలోహ త్రిశూలాన్ని అర్చకులు మురళీస్వామికి అందచేశారు. వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు నరేష్ బాబు, శ్రీనివాసులు, చరణ్ సాహూ, అరవింద్, రమణ, గణేష్, జగదీష్, సతీష్, సురేష్, మహేష్ తదితరులు తమ భక్తిని చాటుకుని సుమారు రూ 9 వేలు విలువగ గల త్రిశూలం అందచేశారు. హిందూ ధర్మపరిరక్షణకు వినాయక ఉత్సవ కమిటీ ఎల్లవేలలా ముందుంటుదని వారు తెలిపారు.

## వికసిత్ భారత్ లక్ష్యంగా కేంద్ర బడ్జెట్

**- బడ్జెట్‌తో అన్ని వర్గాల ప్రజలకు ఊరట బిజేపి నాయకులు**



సమావేశంలో మాట్లాడుతున్న బిజేపి నాయకులు

**ఓబుళదేవరచెరువు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త**

కేం ద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి బడ్జెట్ వికసిత్ భారత్ లక్ష్యంగా రూపొందించారని బిజేపి మండల శాఖ పేర్కొంది. పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన బడ్జెట్ అన్ని వర్గాలకు మేలు జరుగుతుందన్నారు. ఇది అందరూ హర్షిందగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో బిజేపి మండల కన్వీనర్ వీరాంజినేయులు, ఓబీసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ హరిక్రిష్ణ, బిజేవైయం జిల్లా కార్యదర్శి నరేష్, నాయకులు రంగారెడ్డి, అశ్వర్థప్ప, నీలకంఠారెడ్డి, నాగప్ప, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నలుగురి(తో)లో నవ్వుల పాలు



ఇరవై శాఖలకు గానూ హాజరైంది నలుగురు

**యాడికి(తాడిపత్రి), ఫిబ్రవరి 2, ప్రభాతవార్త**

క్షేత్రస్థాయి ప్రజాసమస్యల పరిష్కార వేదికలోనే సమస్యలు పరిష్కరిస్తే జిల్లా స్థాయిలో వందల సంఖ్యలో వెల్లువెత్తవు కదా అనేది జిల్లా స్థాయి అధికారుల ఆలోచన. అయితే అది క్షేత్రస్థాయిలో అపహాస్యమవుతోంది అనడానికి ఈ చిత్రమే నిదర్శనం. సోమవారం యాడికి తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన పీజీఆర్ఎస్‌లో పట్టుమని పదిమంది కూడా లేకపోవడం అధికారుల చిత్తశుద్ధిని వెక్కిరిస్తోంది. కోనుప్పలపాడుకు చెందిన ఓ బాధితుడు గత నెల 9వ తేదీన అర్జీ ఇవ్వడం, దానిపై తహసీల్దార్ సంతకం చేసి సంబంధిత అధికారి అయిన ఎంపీడీవోకు సిఫార్సు చేయడం, సదరు సిఫార్సు ఫిర్యాదు తన వద్దకే రాలేదని ఎంపీడీవో బాధితునితో పేర్కొనడం చూస్తే వారి మధ్య సమన్వయలోపం ఇట్టే తెలిసిపోతోంది. అధికారుల్లో కొరవడిన సమన్వయం, చిత్తశుద్ధి ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే బాధితులకు శాపంగా మారాయి. రెవెన్యూ, మండల పరిషత్, వ్యవసాయ, విద్యుత్తు, వైద్యం, విద్య, పశువైద్యం, గృహనిర్మాణ శాఖ, గ్రామీణ నీటి సరఫరా, జలవనరులు, పంచాయతీ రాజ్ ఏఈ, పౌర సరఫరాల శాఖ, ఉపాధి హామీ, పేదరిక నిర్మూలన, ఆర్‌అండ్‌బీ, ఐసీడీఎస్, ఉద్యానవన శాఖ, అటవీశాఖ వంటి 20 శాఖలకు గానూ ప్రజా సమస్యల పరిష్కార వేదికకు పట్టుమని పది మంది కూడా హాజరు కాకపోవడం బాధాకరం. ప్రతి సోమవారం నిర్వహించే పీజీఆర్ఎస్‌లోనైనా అధికారులందరూ ఒకేచోట ఉంటారులే..వారి సమన్వయంతో సమస్యలు పరిష్కారమవుతాయిలే అనే ఆశతో వచ్చు ప్రజలకు నిరాశే మిగులుతోంది. ఉదాసీనత వీడని ఉన్నతాధికారులతోనూ, జవాబుదారీ తనం లేని క్షేత్రస్థాయి అధికారుల తీరుతోనూ సమస్యలు సమస్యలుగానే మిగిలిపోతున్నాయి. ప్రజా సమస్యల పరిష్కార వేదిక తీరు ప్రచారమెక్కువ.. ప్రయోజనం తక్కువ అనే చందంగా తయారైందని జనం గగ్గోలు పెడుతున్నారు.

## అవాస్తవాలు ప్రచారం చేసే వారిపై చర్యలు తీసుకోండి



అప్‌గ్రేడ్ సిఐకి ఫిర్యాదు చేస్తున్న శ్రీఖాద్రి లక్ష్మినరసింహ సేవా సమితి సభ్యులు

**కదిరి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

శ్రీవారి జన్మనక్షత్రం, స్వాతి నక్షత్రం సందర్భంగా శ్రీవారి కొండల లక్ష్మినరసింహస్వామిగా కొలువైన స్తోత్రాద్రికి (కదిరికొండ) ప్రతి నెల పెద్ద ఎత్తున శ్రీవారిభక్తులు గిరి ప్రదర్శన చేస్తున్నారని, ఇటీవల కాలంలో గొడ్డువెలగలకు వెళ్లే దారిలో పులి పాదముద్రలు కనిపించడం, అవి అటవీ శాఖ అధికారులు నిర్ధారించడం జరిగిందని, ఇదే అదునుగా కొద్ది మంది సోషియల్ మీడియా వేదికగా కుమ్మరవాండ్లపల్లి సమీపంలో పులి సంచరిస్తున్నట్లు అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారని అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని సోమవారం స్థానిక అప్‌గ్రేడ్ సిఐ నిరంజన్‌రెడ్డి, అటవీశాఖ అధికారి గుర్రప్పకి, ఆలయ ఉప కమిషనర్ శ్రీనివాస రెడ్డిలకు శ్రీఖాద్రి లక్ష్మినరసింహస్వామి సేవా సమితి సభ్యులు వేరువేరుగా ఫిర్యాదు చేశారు. అవాస్తవాలను ప్రచారం చేసేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిఐ హామీ ఇచ్చారు.

## అంబటి రాంబాబుపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు




పట్టణ సిఐకి ఫిర్యాదు చేస్తున్న టిడిపి నాయకులు

**కదిరి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి అంబటి రాంబాబు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆదేశాల మేరకు పట్టణ పోలీస్‌స్టేషన్‌లో టిడిపి నాయకులు సోమవారం ఫిర్యాదు చేశారు. టిడిపి పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్ ఫిర్యాదు మేరకు అంబటి రాంబాబుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ డివి.నారాయణరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు వైస్ చైర్మన్ రాజశేఖర్ ఆచారి, కౌన్సిలర్లు ఖాసీం, రంగారెడ్డి, టిడిపి నాయకులు బావుద్దీన్ మహిళా నాయకురాలు పీట్ల రమణమ్మ, టిడిపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఇంటి తాళాలు పగలగొట్టి చోరీ

**నంబులపూలకుంట, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**



క్లూస్ టీం కూడా నేర స్థలాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

ఎన్‌పి కుంట మండలం ఆసం వారి పల్లి గ్రామానికి చెందిన సిద్ధ హరీష్ నాయుడు ఇంటిలో నిన్న రాత్రి 9 గంటల లకు హరీష్ నాయుడు భార్య ఇంటికి సమీపంలో ఉన్న శివాలయం దగ్గర అన్నదానము వద్దకు రాత్రి 9 గంటలకు వెళ్లి 10 గంటలకు ఇంటికి తిరిగి వచ్చి చూడగా ఇంటి తలుపులకు వేసిన బీగం పగలగొట్టి ఇంటిలోనికి ప్రవేశించి ఇంటిలో ఉన్న బీరువాలు పగలగొట్టి బీరువాలో ఉన్న 31 గ్రాముల బంగారు ఆభరణాలను మరియు 20 వేల రూపాయలు డబ్బులను మొత్తం వాటి విలువ సుమారు ఒక లక్ష 44 వేల రూపాయలు ఉంటుందని ఫిర్యాదు ఇవ్వగా సదరు ఫిర్యాదు మేరకు ఎన్‌పికుంట పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## టిఎం రమేష్ కుటుంబాన్ని ఆదుకోవాలని వినతి



తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

**అమడగూరు, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు టిఎం రమేష్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు యనమల గంగులప్ప ఆధ్వర్యంలో సోమవారం తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా గంగులప్ప మాట్లాడుతూ కర్నూల్ జిల్లా బొందిమడుగుల గ్రామానికి చెందిన ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు టిఎం రమేష్‌ను కొంతమంది హత్య చేశారన్నారు. నిందితులపై ఎస్‌సి, ఎస్‌టి యాక్ట్ కింద కేసు నమోదు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే టిఎం రమేష్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు పాల్గొన్నారు.

## నిత్య అన్నదాన పథకానికి రూ.10లక్షలు విరాళం



దాతకు స్వామివారి చిత్రపటాన్ని అందజేస్తున్న ఆలయ ఉప కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి

**కదిరి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

ప్రముఖ ప్రసిద్ది గాంచిన శ్రీమత్‌ఖాద్రి లక్ష్మినరసింహస్వామి నిత్య అన్నదాన పథకానికి అనంతపురం జిల్లా కేంద్రానికి చెందిన చంద్రమోహన్‌గుప్తా రూ.10 లక్షల విరాళం అందజేసినట్లు ఆలయ ఉప కమిషనర్ వెండిదండు శ్రీనివాసరెడ్డి సోమవారం తెలిపారు. నిత్య అన్నదాన పథకానికి విరలాన్ని అందజేసిన చంద్రమోహన్‌గుప్తా కుటుంబ సభ్యులకు ఆలయ అధికారులు ఆలయంలో స్వామివారి, అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించి స్వామివారి శేషవస్త్రం, చిత్రపటం, ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో మాజీ ట్రస్టు బోర్డు సభ్యులు అశ్వర్థనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

06ATP27_06ATP27.qxd 02-02-2026 PM 10:36 Page 1



# వైభవంగా భగళాముఖి అమ్మవారి రథోత్సవం

**- వివిధ గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తజనం**

**- నేటి తెల్లవారుజామున గురుసిద్ధావదూతల వారి రథోత్సవం**



భగళాముఖి అమ్మవారి రథం లాగుతున్న భక్తులు



అమ్మవారి మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించిన దృశ్యం

ఉరవకొండ, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

మండల పరిధిలోని వెలిగొండ గ్రామంలో వెలిసిన భగళాముఖి అమ్మవారి రథోత్సవం స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సరం మాఘమాస బహుళ పాడ్యమి సోమవారం సాయంత్రం అంగరంగ వైభవంగా జరిగింది. సాయంత్రం గురుసిద్దేశ్వర స్వామి మఠం నుండి గురులింగప్ప స్వామి, గ్రామ ప్రజలు, భక్తులు భగళాముఖి అమ్మవారి ఆలయానికి వెళ్లి జెండా ప్రతిష్టాపన గావించారు. అనంతరం భగళాముఖి అమ్మవారి పూజ కార్యక్రమం నిర్వహించి సాయంత్రం అమ్మవారి ఉత్సవమూర్తిని మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ రథంలో కొలువుదీర్చి రథాంగ పూజలు న్విహించిన అనంతరం భగళమ్మ పాహిమాం అంటూ భక్తులు రథాన్ని లాగారు. రథోత్సవం సందర్భంగా ఉదయం నుండి అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు కొనసాగాయి. రథోత్సవంలో గ్రామానికి చెందిన వారే కాకుండా చుట్టు ప్రక్కల గ్రామాల భక్తులు సైతం పెద్దఎత్తున పాల్గొనడం కనిపించింది. కాగా రాత్రి గురు సిద్దేశ్వరస్వామి రథోత్సవంలో భాగంగా భక్తులందరూ కలిసి ఉచ్ఛాయం ఎత్తిన అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. నంది కోలాటములతో గంగనీటి ఊరేగింపు, ఆలూరు గురుసిద్దేశ్వరసా ్వములవారి జీవ సమాధి నుండి తెచ్చిన తీర్థమును తీసుకొచ్చిన అనంతరం శుక్రవారం తెల్లవారుజామున గురుసిద్ధావదూతల వారి రదజోత్సవం, పీఠాధిపతి ఆధ్వర్యంలో భవిష్యత్తును తెలిపే కార్ణీకం చెప్పబడనుంది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా యుపీఎస్ సీఐ బి.మహానంది సిబ్బందితో కలిసి బందోబస్తు నిర్వహించారు.

# చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన అంబటి రాంబాబు దిష్టి బొమ్మదగ్ధం

**- జోగి రమేష్ నారాలోకేష్‌ను విమర్శించడం మానుకోవాలి : టిడిపి నాయకులు**



దిష్టిబొమ్మలను దగ్ధం చేస్తున్న టిడిపి నాయకులు, కార్యకర్తలు

అగళి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారాలోకేష్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అంబటి రాంబటి రాంబాబు, జోగి రమేష్ దిష్టిబొమ్మలను అగళి బస్టాండ్ ప్రాంతంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు దగ్ధం చేశారు. ఆయనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా, ప్రతిపక్షనాయకుడుగా, దేశంలోనే సీనియర్ నాయకుడుగా ఉన్న సీఎం చంద్రబాబునాయుడుని నోటికొచ్చినట్లు అంబటి రాంబాబు మాట్లాడటంతో ఒక్కసారిగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు భగ్గుమన్నాయి. మండలంలోని అన్ని గ్రామాల నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అగళి బస్టాండ్‌ప్రాంతంలోకి చేరి వైఎస్ఆర్‌సిపి నాయకులు అంబటి, జ్యోగి రమేష్‌కి వ్యతిరేకంగా నినాదాలు చేయడంతోపాటు బేషరతుగా చంద్రబాబునాయుడుకి, నారాలోకేష్‌లకు క్షమాపణలు చెప్పాలని, శాఖ పరంగా కూడా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ తిప్పేస్వామి, సింగిల్ విండో అధ్యక్షులు కుమారస్వామి, మాజీ ఎంపిపిలలు బసవరాజు, నరసింహప్ప, మంజునాథ్, షౌకతలి, దాసప్ప, శివకుమార్, రాజు, మంజునాథ్, రమేష్, గోవిందరాజు, లింగరాజు, శివలింగప్ప, జయరామ్, రాజ్‌గోపాల్, గురునాథ్, రవి, సన్నప్ప, రఘు, రామన్న తదితరులు పాల్గొన్నారు.

# శివాలయాల్లో ప్రత్యేక మాఘమాస పూజలు

రామగిరి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



ప్రత్యేక పూజలందుకుంటున్న వీరభద్ర స్వామి

మండలంలోని పలు శివాలయాల్లో మాఘమాసం మూడవ సోమవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామగిరి సమీపంలోని వీరన్న గుట్లలోనూ, పేరూరు భోగేశ్వరస్వామి ఆలయం, కుంటిమద్ది, రామగిరి శివాలయాల్లోనూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారికి ఆకుపూజలు, ప్రత్యేక పుష్పాలంకరణ గావించారు. స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, పూజలు చేశారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. వీరభద్రస్వామి ఆలయంలో శివస్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# షర్మిల జిల్లా పర్యటనను విజయవంతం చేయండి



కాంగ్రెస్ పార్టీ నాయకులు తుంపర్తి పరమేశ్

ధర్మవరంటౌన్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షురాలు షర్మిల సత్యసాయి జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని ఆ పార్టీ నియోజకవర్గ నాయకులు తుంపర్తి పరమేశ్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మహాత్మాగాంధీ ఉపాది హామీ పథకం పరిరక్షణ యాత్రలో భాగంగా ఈనెల 3న కొత్తచెరువు, 4న ధర్మవరం నియోజకవర్గంలోని ముష్టూరు గ్రామంలో బహిరంగ సభలో పాల్గొంటారన్నారు. 2006లో ప్రవేశపెట్టిన మహాత్మాగాంధీ ఉపాది హామీపథకం దేశానికి తలమానికంగా పేదల జీవితాన్ని మార్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదన్నారు. కావున కాం గ్రెస్ కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు.

## మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలపై నేడు సమావేశం

లేపాక్షి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

ప్రపంచ ప్రసిద్ధి చెందిన లేపాక్షి శ్రీదుర్గా పాపనాశేశ్వర వీరభద్రస్వామి దేవాలయంలో ఈనెల 14 నుండి 18 తేదీ వరకు జరుగు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై మంగళవారం ఉదయం 11 గంటలకు సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఆలయ కార్యనిర్వహణ అధికారి నరసింహమూర్తి, ఆలయ కమిటీ చైర్మన్ రామానందన్ పేర్కొన్నారు. ఈ సమావేశానికి భక్తాదులు, గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు తదితరులు హాజరుకావాలని వారు తెలిపారు.

# రెవిన్యూ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కృషి

రొళ్ల ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :



వన్‌బి అందజేస్తున్న జిల్లా కలెక్టర్ స్థానిక తహసిల్దార్

జిల్లాలో రెవెన్యూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ చర్యలు తీసుకున్నట్లు రొళ్ల తహసిల్దార్ షేక్షావలి పేర్కొన్నారు. దీనిలో భాగంగా సోమవారం కలెక్టరేట్లో ప్రయోగాత్మకంగా రెవెన్యూ క్లినిక్ ఏర్పాటు చేశారన్నారు . ప్రతి విభాగానికి ఒక కౌంటర్ ఏర్పాటు చేసి అర్జీదారుల నుంచి వినతులు స్వీకరించినట్లు చెప్పారు. అందులో భాగంగా రొళ్ల మండలం తూబీనకుంట గ్రామానికి చెందిన ఆర్ రమాదేవి భర్త భూతే గౌడ్ ఇటీవల వన్ బి రీప్లేస్మెంట్ కు దరఖాస్తు చేసుకున్నారు. సోమవారం కలెక్టర్ అర్జీదారులతో మాట్లాడి వన్ బి అందజేసినట్లు స్థానిక తహసిల్దార్ షేక్షావలి తెలిపారు. దీంతో ఆ రైతు సమస్య తీరడంతో స్థానిక తహసిల్దార్ కు జిల్లా కలెక్టర్ కు ప్రత్యేకతలు తెలుపుకున్నారు.

# గడ్డివాము దగ్ధం

వజ్రకరూరు ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



మంటలను అదుపుచేస్తున్న స్థానికులు



వివరాలు సేకరిస్తున్న రెవెన్యూ అధికారులు

మండల కేంద్రంలోని బోయ వీధిలో నున్న జయరాంరెడ్డి కి సంబంధించిన గడ్డివాము దగ్ధమైనఘటన వారం చోటుచేసు కుంది. బాధితుడు తెలిపిన వివరాల మేరకు తెల్లవారు జామున ప్రమాదవశాత్తు నిప్పంటుకొని గడ్డివాము దగ్ధమైంద న్నారు మంటలు సమీపంలోని పెంకుల షెడ్డు కు వ్యాపించడంతో పెంకులు కింద ఉన్న కట్టెలన్నీ కాలిపోయాయి. పెంకెలన్నీ కిందపడి ముక్కలు అయ్యాయి. గడ్డివాముతో పాటుగా పెంకుల షెడ్డు కూలిపోవడంతో లక్షల్లో నష్టం వాటిల్లినట్లు బాధితుడు తెలిపాడు. స్థానికులు అగ్నిమాపక శాఖ అధికారుల సహకారంతో మంటలను అదుపులోకి తెచ్చారు. అగ్నిమాపక శాఖ అధికారుల నివేదికను వచ్చిన తర్వాత నష్టాన్ని అంచనా వేయనున్నట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు.

# హాస్టల్ విద్యార్థుల లోకజ్ఞానం కోసం...టీవీ అందజేత

**-దాతృత్వం చాటుకున్న...మంజుల ఉమెన్ చారిటబుల్ ట్రస్ట్**

గోరంట్ల, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



విద్యార్థుల సౌకర్యార్థం టీవీని అందజేస్తున్న దాతలు

ఎందరో అనాధలు, అభాగ్యులు, వృద్ధులకు ఆశ్రయం కల్పిస్తూ మూడు పూటలా భోజన వసతి కల్పించి నూతన వస్త్రాలు అందజేస్తూ అనాధ విద్యార్థులకు చదువు చెప్పిస్తూ నేనున్నానంటూ భరోసా కల్పిస్తున్న గోరంట్ల మండలం కొండాపురం గ్రామ పంచాయతీ కాంగారెడ్డిపల్లి వద్ద ఉన్న శ్రీమంజుల ఉమెన్ చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమం నిర్వాహకురాలు ట్రస్ట్ చైర్మన్ మంజులమ్మ, డాక్టర్ శ్రావణ్‌కుమార్‌లు అనేక సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా విద్యార్థులకు సైతం చేయూత నివ్వాలన్న ఉద్దేశంతో శ్రీసత్యసాయి జిల్లా బుక్కపట్నం మండలం ప్రభుత్వ బిసి బాలికల హాస్టల్‌కు విద్యార్థుల ఆన్లైన్ క్లాసుల కోసం టీవీఅందజేశారు. ఈసందర్భంగా హాస్టల్‌వార్డెన్ శ్రీమంజులఉమెన్ చారిటబుల్‌ట్రస్ట్ వృద్ధాశ్రమం నిర్వాహకురాలు మంజులమ్మకు, డాక్టర్ శ్రావణ్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ట్రస్ట్ చైర్మన్ మంజులమ్మ మాట్లాడుతూ భవిష్యత్తులో మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

# గుత్తిలో రైల్వే కార్మికులు ధర్నా

గుత్తి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



రైల్వే కార్మికులు ధర్నా చేస్తున్న దృశ్యం

అఖిల భారత కోరికల దినోత్సవం పురస్కరించుకొని ఏఐఆర్ఎఫ్ ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారం కోసం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎనిమిదవ వేతన సంఘం అమలు చేయాలని, లోకో పైలట్లకు అలవెన్స్ ఇవ్వాలని, పని భారం తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏడిఎస్ నారాయణ, రామాంజనేయులురెడ్డి, శేఖర్‌బాబు, సుధీర్, మనోహర్, పెద్దసంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# నేడు జిల్లాలో ఎస్‌టి కమిషన్ సభ్యుడి పర్యటన

గుత్తి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



వెంకటప్ప (ఫైల్‌ఫోటో)

రాష్ట్ర ఎస్‌టి కమిషన్ సభ్యుడు వెంకటప్ప మంగళవారం జిల్లాలో విస్తృతంగా పర్యటించనున్నట్లు జిల్లా గిరిజన సంక్షేమ అధికారి శ్రీనివాసరావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. 3న గుత్తి మండలం ఎర్రగుడి గ్రామంలో అధికారులతో సమీక్ష సమావేశం, తదుపరి సేవాఘడ్‌లో సేవాలాల్ మహారాజ్‌ను దర్శించుకుంటారన్నారు. 4న ముద్దినాయనపల్లి, కళ్యాణదుర్గంలో గిరిజన నాయకులతో సమావేశమై తదుపరి ఆర్డీఓ కార్యాలయంలో జరిగే సమావేశానికి హాజరవుతారని ఆయన వివరించారు.

# హలకూరు పంచాయతీ వేలం పాటలో పంచాయితీ ఆదాయానికి గండి!

అమరాపురం పిబ్రవరి 2ప్రబాతవార్త

మండల పరిధిలోని హలుకూరు గ్రామ పంచాయితీ పరిధిలోని చింతపల సాయం వేలంపాట అరకోరా సమాచారం అందించడంతో ఇంకా వేలంపాట పలికిన మొత్తానికి కన్నా ఎక్కువగా వేలంపాడే అవకాశం ఉన్నా కూడా సమాచారం అందించకుండా ఒంటెద్దు పోకడతో పంచాయతీ కార్యదర్శి వేలంపాట నిర్వహించడం జరిగిందని ప్రజలనుండి విమర్శలు వ్యక్తం చేస్తున్న విషయం అందరికి తెలిసిన విషయమే. . కావున ఉన్నతాధికారులు స్పందించి స్థానిక కూటమి నాయకులు మరియు వేలంపాటలో పాల్గొనే వ్యాపారులకు సమాచారం పత్రిక మూలాన తెలిపి పంచాయతీ ఆదాయానికి సహకరించాలని ప్రజలు కోరారు

# మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన



మాదకద్రవ్యాలపై గ్రామంలో అవగాహన కల్పిస్తున్న దృశ్యం

లేపాక్షి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

మండల పరిధిలోని పులమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సోమవారం మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాదకద్రవ్యాలను వాడితే కలిగే నష్టాలను వివరించారు. మాదకద్రవ్యాల వాడకంతో శారీరక మానసిక స్థితి దెబ్బతింటాయన్నారు. ఆరోగ్యపరంగా తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. క్రమశిక్షణతో చక్కగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ భార్గవి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సౌజన్య, తదితరులు పాల్గొన్నారు.

# వేలంపాటలో లక్ష నలభై వేలు తమ్మడేపల్లి పంచాయతీకి ఆదాయం

అమరాపురం పిబ్రవరి 2 ప్రభాతవార్త



వేలం పాట దృశ్యం

మండల పరిధిలోని తమ్మడేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణంలో స్థానిక గ్రామ కార్యదర్శి యోగానంద సమక్షంలో చింత తోపు వేలంపాటను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవగనపల్లి గ్రామానికి చెందిన భీమన్న లక్షఇరవైవేల రూపాయలకు వేలంపాటను దక్కించుకున్నారు. గౌడన్న కుంట చింత తోపు వేలంపాట ద్వారా మారన్న ఇరవై వేలు రూపాయలకు దక్కించుకున్నారు తమ్మడేపల్లి గ్రామ పంచాయతీకి ఆదాయం చేకూరునట్లు గ్రామ కార్యదర్శి తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సదానంద్ గౌడ్, తమ్ముడే పల్లి పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ నాగభూషణ వేలం పాటలో ప్రజలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ క్యాంపులో ఉచిత భోజన సౌకర్యం

బుక్కపట్నం, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త



ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న సత్య సాయి మొబైల్ మెడికల్ క్యాంపు సిబ్బంది

మండల పరిధిలోని చెన్నారాయుణి పల్లి గ్రామంలో ఎన్నో ఏళ్ల నుండి నిర్వహిస్తున్న శ్రీ సత్యసాయి మొబైల్ మెడికల్ క్యాంపు నందు ప్రజలకు ఎన్నో రోగాలకు ఉచిత వైద్యం అందిస్తున్నారు. దీర్ఘకాలిక వ్యాధులైన షుగర్ , బిపి, నరాల బలహీనత, కిడ్నీ, లివర్, గుండె సంబంధిత వైద్య పరీక్షలను సైతం అందిస్తున్నారు. నిత్యం ఈ మెడికల్ క్యాంపు నందు చెన్నారాయనిపల్లి గ్రామస్తులే కాక చుట్టు పక్కల గ్రామాలైన బుచ్చయ్య గారి పల్లి, జానకంపల్లి, సిద్ధరాంపురం, గూనిపల్లి, పాముదుర్తి, అగ్రహారం, కొత్తకోట తదితర గ్రామాలతో పాటు మండల కేంద్రమైన బుక్కపట్నం నుండి కూడా చాలామంది రోగులు ఈ మెడికల్ క్యాంపుకు హాజరై చికిత్సలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలో చెన్నారాయునిపల్లి గ్రామస్తులు సత్యసాయి మెడికల్ క్యాంపు నందు ప్రతి నెల రెండవ తేదీన ఉచిత భోజన సౌకర్యాలను కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ భగవాన్ సత్యసాయి బాబా సంకల్పంతోనే తాము ఈ ఉచిత భోజన సౌకర్యాలను కల్పిస్తున్నట్లు తెలియజేశారు. భగవాన్ సత్య సాయి బాబా ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని వారు ఆకాంక్షించారు. కాగా గ్రామస్తులు ఏర్పాటు చేస్తున్న ఉచిత భోజన సౌకర్యం పట్ల ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# నడిరోడ్డుపై ఆగిపోయిన ఆర్టీసీ పల్లె వెలుగు బస్సు..!

**- మరో బస్సులో వెళ్లిపోయిన ప్రయాణీకులు**

ఉరవకొండ, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త




సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ముందు ప్రధాన రోడ్డుపై ఆగిపోయిన ఆర్టీసీ బస్సు

ఉరవకొండ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు సాంకేతిక కారణాలతో నడిరోడ్డుపై ఆగిపోవడంతో ప్రయాణీకులు ఇబ్బందులు పడిన ఘటన సోమవారం ఉదయం 6 గంటల సమయంలో ఉరవకొండ పట్టణంలో చోటు చేసుకుంది. ఆర్టీసీ డిపో నుండి ప్రయాణీకులతో బయలుదేరిన ఉరవకొండ-గుంతకల్లు పల్లె వెలుగు బస్సు కొన్ని నిమిషాల్లోనే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సమీపంలో ప్రధాన రహదారిపై ఆగిపోయింది. దీంతో బస్సు డ్రైవర్ ఎంత ప్రయత్నించినా బస్సు స్టార్ట్ కాకపోవడంతో చేసేదేమీలేక ప్రయాణీకులు మరొక బస్సు రాగానే అందులో ఎక్కి వెళ్లిపోవాల్సి వచ్చింది. డిపో నుండి బస్సును బయటకు పంపే సమయంలో బస్సు కండీషన్‌ను సక్రమంగా పరీక్షించి పంపితే ఇలాంటి ఘనటలు చోటు చేసుకోవని ప్రయాణీకులు చెబుతున్నారు.

# శ్రీ సత్య సాయి సాగరమాల సుందరీకరణ ప్రాజెక్ట్.

కొత్తచెరువు ఫిబ్రవరి 2 ప్రభాతవార్త.



కొత్తచెరువు సమగ్ర చరిత్ర పుస్తకాన్ని ఇరిగేషన్ అధికారులకు అందజేస్తున్న రిటైర్డ్ హెచ్‌ఎం

జిల్లాలోని అతిపెద్ద చెరువు అయినా బుక్కపట్నం చెరువు శ్రీ సత్య సాయి సాగరమాల సుందరీకరణ ప్రాజెక్టు గురించి ఇరిగేషన్ అధికారులకు రిటైర్డ్ హెడ్మాస్టర్ వెంగ న్న వివరించారు బుక్కపట్నం చెరువు లోకి డ్రైనేజీ నీరు కలవడం, చెరువు కట్ట అక్కడక్కడ పగుళ్ళకు లోను కావడం, చెరువులో నీరు లీకుకావడం తదితర అంశాల పైన ఇరిగేషన్ అధికారులు పరిశీలించారు వాటిలో భాగంగా రిటైర్డ్ హెడ్మాస్టర్ వెంగ న్న ఇరిగేషన్ అధికారులు డి .గురుమూర్తి ఈ ఈ, టి గంగాద్రి డీ ఈ, పి సుధాకర్ రాజు ఏ ఈ లను కలసి చెరువు కట్టమీద వెలసిన అక్కమ్మ దేవతల సమీపంలో చిక్కప వడయా రు బుక్కపట్నం చెరువు నిర్మాణం, శ్రీకృష్ణదేవరాయల శిలాశాసనం , తదితర అంశాల గురించి వివరించి అనంతరం ఆయన రచించిన కొత్తచెరువు సమగ్ర చరిత్ర పుస్తకాన్ని అందజేశారు.

# ఈనెల 12న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి.. సిపిఐ నాగార్జున

రాయదుర్గం ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

లేబర్ కోర్టు రద్దుకై ఈ నెల 12న దేశవ్యాప్తగ తలపెట్టిన సమ్మెను విజయవంతం చేయాలని స్థానిక సిపిఐ నాయకులు నాగార్జున పిలుపునిచ్చారు ఈ మేరకు స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఈ విషయాన్ని వెల్లడించారు లేబర్ కోర్టుతో పాటు కార్మికులకు సంబంధించిన పది డిమాండ్లు కూడా కేంద్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఆంధ్రప్రదేశ రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టుల అభివృద్ధి..

**హైదరాబాద్ - బెంగళూరు మధ్య ప్రయాణ సమయం రెండు గంటలు**

**దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్త**

గుంతకల్ రైల్వే ఫిబ్రవరి 02: ప్రభాతవార్త



గుంతకల్ రైల్వే మేనేజర్ చంద్ర శేఖర్ గుప్తా..

దక్షిణ మధ్య రైల్వేలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టుల అభివృద్ధి కోసం 202627 సంవత్సరానికి గరిష్ట స్థాయిలో రూ. 10,134 కోట్ల నిధుల కేటాయింపు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ 2026 బడ్జెట్ ముఖ్యాం శాలు పై గుంతకల్ డివిజన్ మేనేజర్ చంద్రశేఖర్ గుప్తా పత్రికా సమావేశం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా వివిధ రైల్వే ప్రాజెక్టుల అభివృద్ధికోసం మొత్తం రూ. 92,649 కోట్ల పనులు పురోగతిలో ఉన్నాయి. రైల్వేలకు కేటాయింపులతో కూడిన కేంద్ర బడ్జెట్‌ను 01 ఫిబ్రవరి 2026 న పార్లమెంట్‌లో సమర్పించారు. ఈ సందర్భంగా కేంద్ర రైల్వే సమాచార ప్రసార శాఖ, ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖల మంత్రి అశ్విని వైష్ణవ్, న్యూఢిల్లీ నుండి తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు సంబంధించిన కేటాయింపుల ముఖ్యాంశాలపై వివరించారు. సికింద్రాబాద్ లోని రైల్ నిలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బడ్జెట్ కేటాయింపులోని అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ 20262027సంవత్సరానికిగాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రికార్డు స్థాయిలో రూ. 10,134 కోట్ల బడ్జెట్ కేటాయింపులు మంజూరు అయ్యాయని తెలియజేశారు. 200914 సంవత్సరాల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వార్షిక సగటు బడ్జెట్ వ్యయం రూ . 886 కోట్లు మాత్రమే అని ఆయన పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బడ్జెట్ కేటాయింపులు ఉమ్మడి రాష్ట్రానికి 200914 మధ్య కాలంలో జరిగిన సగటు కేటాయింపులతో పోలిస్తే 11రెట్లు పెరిగిందని తెలియజేశారు. మంత్రి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రూ. 92,649 కోట్ల కోట్ల విలువైన వివిధ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు అమలు చేయబడుతున్నాయని మరియు ఆంధ్రప్రదేశ్‌లోని రైల్వే నెట్‌వర్క్ ఇప్పుడు 100శాతం విద్యుదీకరణ చెందిందని తెలియజేశారు. దేశవ్యాప్తంగా ఏడు హై స్పీడ్ రైలు కారిడార్లను ప్రకటించారు. ఈ ఏడింటిలో, హైదరాబాద్ - బెంగళూరు మరియు హైదరాబాద్ - చెన్నై అనే రెండు హై స్పీడ్ రైలు కారిడార్లు ప్రధానంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుండా వెళ్తాయి మరియు రాష్ట్ర ప్రజలకు అపారంగా ప్రయోజనం చేకూరుస్తాయి. ఈ రెండు హై స్పీడ్ రైలు కారిడార్లు ప్రయాణ సమయాన్ని గణనీయంగా తగ్గించడంలో సహాయపడతాయి. ఈ కారిడార్లు ఆర్థిక వృద్ధి కారిడార్లుగా పనిచేస్తూ విద్య, ఆరోగ్యం, వ్యాపారం మొదలైన వాటికి సౌకర్యం కల్పిస్తాయి. ఈ హైస్పీడ్ రైళ్లప్రవేశంతో హైదరాబాద్ - బెంగళూరు మధ్య ప్రయాణ సమయం 2గంటలు మరియు హైదరాబాద్ - చెన్నై మధ్య ప్రయాణసమయం 2గంటల 55నిమిషాలుగా ఉంటుందని అంచనా. ఆంధ్రప్రదేశ్‌లో ప్రధానప్రాజెక్టులలో పెట్టుబడులపై నిరంతర దృష్టి సారించడం వలన రాబోయే సంవత్సరాల్లో మౌలిక సదుపాయాల వృద్ధికి మరియు మెరుగైన అనుసంధానాన్ని వైపు ముందుకు నడిపించే ఒక ముఖ్య మైన శక్తిగా రైల్వే బడ్జెట్ నిలుస్తుంది తెలిపారు. ఈ ఈ కార్యక్రమంలో సీనియర్ డివో యం.శ్రవణ్‌కుమార్, సీనియర్ డిసిఎం మనోజ్‌లు పాల్గొన్నారు.

# వికలాంగులు, వృద్ధుల సమస్యలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి..

**జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్**

పుట్టపర్తి, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త



ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా ఎస్పీ సతీష్ కుమార్

ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదుల పట్ల పోలీసు అధికారులు అత్యంత వేగంగా స్పందించాలని, ముఖ్యంగా వికలాంగులు, వృద్ధుల సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం పుట్టపర్తిలోని జిల్లా పోలీస్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కార్యక్రమంలో ఎస్పీ స్వయంగా పాల్గొని బాధితుల నుంచి 130, వినతులను స్వీకరించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులతో ఎస్పీ నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నడవలేని వికలాంగుల వద్దకే వెళ్లి స్వయంగా వారి సమస్యను విని, తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ కలహాలు, భూ తగాదాలు, భార్యాభర్తల మధ్య వివాదాలు, సైబర్ నేరాలు, చీటీ మోసాలు తదితర సమస్యలపై బాధితులు తమ విన్నపాలను ఎస్పీకి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ ఇందిర, ఎస్‌బీ సీఐ వెంకటేశ్వర్లు, డీటీఆర్‌బీ సీఐ లక్ష్మీకాంత్ రెడ్డి తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధిని ఓర్వలేకే వైఎస్ఆర్సిపి నాయకురాలు మాజీమంత్రి ఉషశ్రీ గ్రామాల్లో చిచ్చు పెడుతున్నారు

**ఉషశ్రీ పై కేసులు నమోదు చేయాలని ఎస్ ఐ వెంకటేశులుకు ఫిర్యాదు**

పెనుకొండ ఫిబ్రవరి 2 (ప్రభాతవార్త)



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు



మాజీ మంత్రి ఉషశ్రీపై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

పెనుకొండ నియోజకవర్గం లో మంత్రి సవిత చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు మాజీ మంత్రి ఉషశ్రీ గ్రామాల్లో చిచ్చు పెడుతున్నారని, యువతను రెచ్చగొడుతున్నారని, ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న మాజీ మంత్రి ఉషశ్రీచరణ్ పై కేసు నమోదు చేయాలని పెనుకొండ పట్టణ టీడీపీ నాయకులు ఎస్ ఐ ఎస్ఐ వెంకటేశులకు సోమవారం ఫిర్యాదు చేశారు. సోమవారం పట్టణంలోని అన్నా క్యాంటీన్ టిడిపి కార్యాలయంలో పట్టణ టిడిపి నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెనుకొండ శాసనసభ్యులు మంత్రి సవితమ్మ గ్రామాల్లో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్న తీరు, గ్రామాలను అభివృద్ధి పరుస్తున్న తీరును చూసి ఓర్వలేక జిల్లా వైసిపి అధ్యక్షురాలు ఉషశ్రీ గ్రామాల్లో చిచ్చు పెడుతోందని పెనుకొండ పట్టణ టిడిపి ఎన్డీయే కూటమి నాయకులు పేర్కొన్నారు, పెనుకొండ మున్సిపాలిటీ కోనాపురం గ్రామంలో ఆదివారం జిల్లా వైసిపి అధ్యక్షురాలు ఉషశ్రీ సమావేశాల పేరుతో గ్రామాల్లో పర్యటించి ప్రజలను రెచ్చగొట్టేలా మాట్లాడటం సరికాదని టిడిపి నాయకులు, మహిళా నేతలు హితవు పలి కారు. రాష్ట్రాభివృద్ధికోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు , మంత్రి సవితమ్మ ఎంతో కృషిచేస్తున్నారన్నారు. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఉషశ్రీ గ్రామాల్లో రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేయడం సబబుకాదన్నారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్లో ఉషశ్రీ పై కేసు నమోదు చేయాలని టిడిపి నాయకులు ఫిర్యాదు చేశారు.

# 8న ఏటి గంగమ్మ తల్లి తిరునాళ్ళు

### - పుణ్య స్నానాలకై భారీగా తరలిరానున్న భక్తజనం

**ఉరవకొండ, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**



మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళం గ్రామ సమీపంలోగల పెన్నానదీ పరివాహక ప్రాంతం వంతెన కిందివైపున వెలసిన ఏటి గంగమ్మతల్లి తిరునాళ్ళు స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం మాఘమాసం బహుళ పాడ్యమి ఈనెల 8వ తేదీ ఆదివారం జరుగనుంది. ప్రతి ఏడాది మాఘమాసం 3వ ఆదివారం అమ్మవారి జాతర నిర్వహించడం అనవాయితీగా వస్తోంది. ఉరవకొండ చుట్టుప్రక్కల మండలాల నుండే కాకుండా కర్నాటక ప్రాంతం నుండి కూడా వేలాది ఈ ఉత్సవంలో పాల్గొని పెన్నానదీ పరివాహక ప్రాంతంలో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారిని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. అంతే కాకుండా ఇక్కడే గొర్రెలు, మేకలు, కోళ్ళు బలి ఇచ్చి వంటలు వండుకొని ఆరగించడం పరిపాటి. కాగా హెచ్ఎల్‌సీకు నీటి ప్రవాహనం ఆగిపోవడంతో పెన్నానది పరివాహక పాత్రంలో నీరు తక్కువగా ఉండటం విశేషం.

# తనిఖీలు పకడ్బందీగా నిర్వహిస్తూ అక్రమ మద్యం రవాణాను అరికట్టండి

### - ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ నాగమద్దయ్య - ఉరవకొండ ఎక్సైజ్ స్టేషన్, విడపనకల్లు, డోనేకల్లు చెక్‌పోస్టుల తనిఖీ

**ఉరవకొండ, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**



ఉరవకొండ ఎక్సైజ్ స్టేషన్ తనిఖీ చేస్తున్న ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ నాగమద్దయ్య, ఏఈఎస్ శ్రీరామ్

సరిహద్దు ప్రాంతంలో ఉన్న చెక్‌పోస్టులలో వాహనాల తనిఖీలు పకడ్బందీగా నిర్వహిస్తూ అక్రమ మద్యం రవాణాను అరికట్టాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ నాగమద్దయ్య సిబ్బందిను ఆదేశించారు. సోమవారం ఆయన



విడపనకల్లు చెక్‌పోస్టులో రికార్డు తనిఖీ చేస్తున్న ఎక్సైజ్ స్టేషన్ తనిఖీ చేస్తున్న ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ నాగమద్దయ్య, ఏఈఎస్ శ్రీరామ్

ఏఈఎస్ శ్రీరామ్‌తో కలిసి ఉరవకొండ ఎక్సైజ్ స్టేషన్‌ను తనిఖీ చేసి స్టేషన్ పరిధిలో నమోదైన ఎక్సైజ్ కేసులు, ఎక్సైజ్ రాబడిపై అధికారులతో సమీక్షించారు. అనంతరం విడపనకల్లు, డోనేకల్లు ఎక్సైజ్ చెక్‌పోస్టులను తనిఖీ చేసిన ఆయన వాహన తనిఖీలు జరుగుతున్న తీరుపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ నాగమద్దయ్య మాట్లాడుతూ సరిహద్దు చెక్‌పోస్టుల్లో పటిష్ట నిఘా కొనసాగించాలని కర్నాటక ప్రాంతం నుండి వచ్చే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. ఎక్కడా అక్రమ, నకిలీ మద్యం అమ్మకాలు జరుగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ రవిచంద్ర, సబ్ ఇన్‌స్పెక్టర్ పోతులయ్య, చెక్‌పోస్టు అధికారి శ్రీరాములు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా కొల్హాపురి మహాలక్ష్మి వేడుకలు


**అగళి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**



3 రోజులపాటు కొల్హాపురి మహాలక్ష్మి జాతర వేడుకలు నిర్వహించాలని, మండలంలోని గ్యారగొండనపల్లి గ్రామస్తులు నిర్ణయించుకుని రత్నగిరి గ్రామం నుంచి మహాలక్ష్మి ఉత్సవ విగ్రహాలను మేళ తాళాలతో, డప్పు వాయిద్యాలతో శాస్త్రోక్తంగా ఖాళీనడకన జీజిహల్లికి తీసుకొచ్చారు. మహాలక్ష్మికి ప్రత్యేక పందిరి ఏర్పాటు చేసి మహాలక్ష్మిని అక్కడ కూర్చోబెడతారు. మహిళలు పెద్ద ఎత్తున హారతులను దేవికి అర్పిస్తారు. ఈ మహాలక్ష్మి జాతర వేడుకలకు అధిక సంఖ్యలో భక్తులు హాజరవుతారు. మొదటి రోజు పూజ అనంతరం రెండవ రోజు మంగళహారతి అనంతరం హాజరైన వారికి విందుభోజనం ఏర్పాటు చేస్తారు.

# ఘనంగా మాగోడు రంగనాథస్వామి రథోత్సవం

**అగళి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**



రథంపై పూల వర్షం కురిపిస్తున్న భక్తులు

అగళి మండలానికి సరిహద్దులో ఉన్న కర్ణాటక రాష్ట్రం తుమకూరు జిల్లా శిర తాలూకా మాగోడు రంగనాథస్వామి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఇప్పటికే శాస్త్రోక్తంగా జల్దిపూజను స్వామికి వ్రోవితాలం, పూజారులు పూర్తి చేశారు. మాగోడు రంగనాథస్వామి రథోత్సవానికి ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. పున్నమిరోజు దేవాలయం వద్ద భక్తులు నిద్రపోవడం ఆనవాయితీ. సదరు రోజు ఇక్కడ దేవాలయం ఆవరణలో నిద్రిస్తే దీర్ఘకాలిక రోగాలు నయం అవుతాయని, ఐశ్వర్యం సిద్దిస్తుందని, వివాహం కానివారికి వివాహాలు జరుగుతాయని, అంతా మంచే జరుగుతుందని భక్తుల విశ్వాసం. వేల సంఖ్యలో భక్తులు హాజరై దేవాలయం ఆవరణంలో నిద్రించారు. రథోత్సవం రోజు వారి కోరికలు నెరవేరాలంటే రథంపై అనుకున్నవిధంగా అధిక మొత్తంలో పూలమాలలు వేసి మొక్కులు తీర్చుకుంటారు. దేవాలయం గర్భగుడి పక్కన 50 కెజిలు, 100 కెజిలు ఇలా స్వామికి పూలమాలలు వేస్తామని భక్తులు మొక్కుకుని ఉంటారు. ఆ విధంగా పూలమాలలను కొలిచి స్వామిపై వేస్తారు. మహా మంగళహారతి అనంతరం ఆలయ మండలి వారు భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు.

# 4న ప్రత్యేక విద్యుత్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

**రామగిరి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక పుట్టపర్తి ఆపరేషన్ డివిజన్ ఆధ్వర్యంలో ప్రత్యేక విద్యుత్ అదాలత్ కార్యక్రమాన్ని ఈ నెల 4న నిర్వహిస్తున్నట్లు ఆ శాఖ ఈఈ శివరాములు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 4న మధ్యాహ్నం 3:30 నుంచి 5:30 గంటల వరకు పుట్టపర్తి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కార్యాలయంలో ఈ విద్యుత్ అదాలత్ జరుగుతుందన్నారు. ఈ విద్యుత్ అదాలత్‌లో వినియోగదారుల దీర్ఘకాలిక సమస్యలను లిఖిత పూర్వకంగా తెలియపరచి వారి సమస్యల పరిష్కరించుకోవాలని ఆయన తెలిపారు. ఈ అదాలత్ పుట్టపర్తి, ధర్మవరం సబ్ డివిజన్‌లోని వినియోగదారులు హాజరు కావాలన్నారు.

# కొత్తూరు జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రాంగణమంతా సిమెంట్ రోడ్ల నిర్మాణం

### రోడ్ల నిర్మాణ దాతమోరేపల్లి చౌలం రామకృష్ణ చౌదరికి ఘన సన్మానం



పాఠశాల ప్రాంగణంలో సిమెంట్ రోడ్లు నిర్మించిన దాతను ప్రశంసిస్తున్న దృశ్యం

**కళ్యాణదుర్గం ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

కొత్తూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణం ఎగుడు-దిగుడులతో ఉండటంతో వర్షాకాలంలో వర్షపు నీరు నిలిచి, విద్యార్థులు పాఠశాలకు రావడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి నెలకొంది. ఈ సమస్యను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం మోరేపల్లి మల్లికార్జునప్ప గారి తనయుడు మోరేపల్లి చౌలం రామకృష్ణ చౌదరి గారి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన రామకృష్ణ చౌదరి, కొత్తూరు జెడ్పీ ఉన్నత పాఠశాలకు మోరేపల్లి చౌలం రామకృష్ణ చౌదరి ఉదార సహాయంతో కొత్తూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణం ఎగుడు-దిగుడులతో ఉండటంతో వర్షాకాలంలో వర్షపు నీరు నిలిచి, విద్యార్థులు పాఠశాలకు రావడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి నెలకొంది. ఈ సమస్యను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం మోరేపల్లి మల్లికార్జునప్ప గారి తనయుడు మోరేపల్లి చౌలం రామకృష్ణ చౌదరి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన రామకృష్ణ చౌదరి గారు, దాదాపు లక్ష రూపాయలకు పైగా ఖర్చుతో పాఠశాల ప్రాంగణం అంతా సిమెంట్ రోడ్డు నిర్మించి విద్యార్థులకు సౌకర్యవంతమైన వాతావరణాన్ని కల్పించారు. ఆయన చేసిన ఈ సేవ వల్ల విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పాఠశాలకు హాజరవు తున్నారని ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యా యులు నాగరాజు, పీఎస్ హెచ్ఎం డెగావత్ రవీంద్రనాథ్, ఉపాధ్యాయులు ఆదినారాయణ, బాలరాజు, గణేష్, అలివేలమ్మ, మల్లారెడ్డి, రామాంజనేయులు, కృష్ణ, శివాసిని భాయ్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఎస్ఎంసి చైర్మన్ గోవిందప్ప, గ్రామ పెద్దలు నాగప్ప, క్రిష్టప్ప, ఊరు బావి గోవిందప్ప, బొమ్మలింగప్ప, నరసింహప్ప, వన్నూరు స్వామి, మంజునాథ్ తదితరులు రామకృష్ణ చౌదరి కి హృదయపూర్వక కృతజ్ఞతలుతెలిపారు సమాజాభివృ ద్ధిలో భాగంగా విద్యకు ఆయన అందించిన ఈ సహాయం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని పలువురు అభిప్రాయ పడ్డారు. లక్ష రూపాయలకు పైగా ఖర్చుతో పాఠశాల ప్రాంగణం అంతా సిమెంట్ రోడ్డు నిర్మించి విద్యార్థులకు సౌకర్యవంతమైన వాతావరణాన్ని కల్పించారు. ఆయన చేసిన ఈ సేవ వల్ల విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పాఠశాలకు హాజరవుతున్నా రని ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యా యులు నాగరాజు, పీఎస్ హెచ్ఎం డెగావత్ రవీంద్రనాథ్, ఉపాధ్యాయులు ఆదినారాయణ, బాలరాజు, గణేష్, అలివేలమ్మ, మల్లారెడ్డి, రామాంజనేయులు, కృష్ణ, శివాసిని భాయ్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఎస్ఎంసి చైర్మన్ గోవిందప్ప, గ్రామ పెద్దలు నాగప్ప, క్రిష్టప్ప, ఊరు బావి గోవిందప్ప, బొమ్మలింగప్ప, నరసింహప్ప, వన్నూరు స్వామి, మంజునాథ్ తదితరులు రామకృష్ణ చౌదరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. సమాజాభి వృద్ధిలో భాగంగా విద్యకు ఆయన అందించిన ఈ సహాయం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.

# శ్రీలక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

**రొళ్ల ఫిబ్రవరి2 ప్రభాతవార్త:**

మండలంలో ప్రసిద్ధికెక్కిన శ్రీలక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు మార్చి 3 నుంచి ప్రారంభిస్తున్నట్లు ఆలయ కమిటీ ఓ ప్రకటన ద్వారా తెలిపింది. ఈ బ్రహ్మోత్సవాలు వారం రోజులపాటు జరగనున్నాయి. అందులో భాగంగా 3న బ్రహ్మరథోత్సవం, 4న వసంతోత్సవం మీసలు కలిగియుట, సాయంత్రం కొండపై జ్యోతి దర్శనం, 5న స్వామి ఉత్సవం మరియు గరుడోత్సవం, 6న పూల పల్లకి, 7న దేవత కీర్తనలు, 8 భూతప్ప సేవలు, 9న 101 నైవేద్యం, భక్తుల నుండి ముదుపులు సేకరణ, రాత్రి భూతప్పల ఉత్సవాలు, 10న మహా మంగళహారతి ప్రసాద వినియోగం చేస్తున్నట్లు ఆలయ కమిటీ పేర్కొంది. కర్ణాటక మధుగిరి తాల్లూకు హనుమంతపురం గ్రామం ఈడిగ కరియన్న కుటుంబం వారి నుంచి భక్తాదులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపింది. అన్నదానం, దేవుని అభివృద్ధి కార్యక్రమములకు సహాయం చేయు భక్తాదులు వస్తురూపంలోగాని, ధన రూపంలోగాని కమిటికి చెల్లించవలసిందిగా కోరారు. కానుకలను చెల్లించే భక్తులు హుండిలో కానీ కమిటి సభ్యుల నుండి రశీదు తీసుకోవాలని కోరింది.

# ప్రభుత్వ డిగ్రీకళాశాలలోనే చేరండి

### ఇంటర్ విద్యార్థినిలకు డిగ్రీకళాశాల అధ్యాపకుల అవగాహన

**ధర్మవరంటౌన్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**



ఇంటర్ విద్యార్థినిలతో డిగ్రీకళాశాల అధ్యాపకులు

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోనే నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని కేహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు ఇంటర్ విద్యార్థినిలకు సూచించారు. ఈ మేరకు సోమవారం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో డిగ్రీ కళాశాల అధ్యాపకులు గోపాలానాయక్, షమీవుల్లా, కిరణ్ కుమార్, ఆనంద్, ధనుంజయ, మీనలు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అందించే నాణ్యమైన విద్య పై అవగాహన కల్పించారు. అదేవిధంగా కళాశాలలో అన్ని సౌకర్యాలు ఉన్నాయని తెలిపారు. కావున ప్రతి విద్యార్థిని ఇంటర్ పూర్తిఅయిన తరువాత ప్రభుత్వ డిగ్రీకళాశాలలో చేరాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలోజూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వనితావాణి, అధ్యాపకులు పెద్దన్న మీన, రామాంజులరెడ్డి, మల్లికార్జునలు పాల్గొన్నారు.

# రెచ్చిపోతున్న కేబుల్ వైర్ దొంగలు

**అగళి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**



కేబుల్ వైర్ దొంగతనం చేసిన దృశ్యం

మండల పరిధిలోని మధుడి గ్రామ పరిసరాల్లో ఆదివారం రాత్రి ఏకధాటిగా 11 మంది రైతులకు చెందిన బోరుబావులకు అమర్చిన కేబుల్ వైర్లను చోరీకి గురైనట్లు బాధిత రైతులు వాపోతున్నారు. సర్పంచ్ శివకుమార్‌కు సంబంధించిన బోర్ బావికి అమర్చినవంద మీటర్లు కేబుల్, దేవరాజ్ అనే రైతుకు చెందిన ఇరవై మీటర్లు, పూజారి రంగనాథప్పకు చెందిన 30 మీటర్లు, శ్రీనాథ్ అనే రైతుకు చెందిన 60 మీటర్లు, మహేష్ అనే రైతుకు చెందిన 80 మీటర్లు, గిరీష్ స్వామికి చెందిన 180 మీటర్లు, సత్యనారాయణకు చెందిన 80 మీటర్లు, రవిశంకర్ ఆరాధ్య కు చెందిన పది మీటర్లు, మాజీ ఎంపీపీ నరసింహయ్యకు చెందిన 15 మీటర్లు, గోవిందప్పకు చెందిన పది మీటర్లు, కరి దాసనపల్లి పంచాయతీకి చెందిన బోర్ బావికి సంభందించిన ఐదు మీటర్లు, చోరి చేసినట్లు బాధిత రైతులు వాపోతున్నారు. ఇటీవల కాలంలో బోర్ బావులకు అమర్చిన కేబుల్ వైర్లు చోరీ చేయడమే లక్ష్యంగా గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనాలు చేస్తున్నారు. కావున సంబంధిత అధికారులు చొరవ తీసుకుని మండలంలో జరుగుతున్న కేబుల్ వైర్ దొంగతనాలను అరికట్టాలని రైతులు కోరుతున్నారు.

# ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వైకాపా నాయకులు

**డి.హిరేహాళ్ ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**



డిటికి వినతిపత్రం ఇస్తున్న తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షుడు

వైకాపా నాయకులు 62 సెంటర్ ప్రభుత్వ భూమిని కబ్జా చేశారని తెదేపా గ్రామ కమిటీ గ్రామ కమిటీ అధ్యక్షుడు అధ్యక్షుడు మల్లికేతి తాయప్ప డిటి సురేష్ కుమార్ కు వినతి పత్రం ఇచ్చారు. సోమవారం డి.హిరేహాళ్ మండలం ఓబులాపురం గ్రామానికి చెందిన గ్రామ కమిటీ అధ్యక్షుడు మండల రెవెన్యూ కార్యాలయంలో డి టి కి ఇచ్చిన వినతి పత్రంలో పలు అంశాలను పేర్కొంటూ అబ్జాకు గురైన విషయం విలేకరులకు తెలియపరిచారు. మండలం పరిధిలోని ఓబుళపురం గ్రామం లో సర్వే నంబర్ 100 లో దాదాపు 62 సెంట్లు భూమిని వాల్మీకి ఆశ్రమంకు కేటాయించాలని 2013 రెవెన్యూ అధికారులను కోరగా ఆ భూమిని వాల్మీకి ఆశ్రమం కు కేటాయించేందుకు నిర్ణయించరన్నారు. అయితే ఆ భూమికి హద్దులు లేకపోవడంతో, గత వైసిపి పాలనలో పాలకులు కొందరు ఆక్రమించుకున్నారని ఆయన పేర్కొన్నారు. కబ్జాకు గురైన ఆ భూమికి సంబంధించిన హద్దులు చూపించాలని వినతి పత్రంలో మండల సర్వేర్ ను కోరినట్లు ఓబులాపురం కమిటీ అధ్యక్షుడు కోరినట్లు వివరించారు. గతంలో వాల్మీకి ఆశ్రమంకు కేటాయించిన ఆ ప్రభుత్వ భూమిని కబ్జాదారుల నుండి రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకొని తిరిగి వాల్మీకి ఆశ్రమముకు కేటాయించాలని ఆయన డి టి కి విన్నవించారు.

# తిరుమల లడ్డూపై అసత్య ఆరోపణలు

### కూటమి నాయకులపై కళ్యాణదుర్గం పోలీస్ స్టేషన్‌లో వైస్సార్సీపీ ఫిర్యాదు

**కళ్యాణదుర్గం ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**



పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తున్న వైసీపీ నాయకులు

తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అత్యంత పవిత్రమైన లడ్డూ ప్రసాదంపై కూటమి నాయకులు చేస్తున్న నిరాధారమైన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ కళ్యాణదుర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. లడ్డూ ప్రసాదంలో జంతు కొవ్వు, చేప నూనె కలిపారంటూ బాధ్యతా రాహిత్యంగా ఆరోపణలు చేస్తూ భక్తుల మనోభావాలను దెబ్బతీసే ప్రయత్నం జరుగుతోందని వారు మండిపడ్డారు. ఈ విధమైన వ్యాఖ్యలు కేవలం రాజకీయ లబ్ధి కోసమే చేస్తున్న అసత్య ప్రచారాలేనని ఆరోపించారు. ఈ నేపథ్యంలో సోమవారం కళ్యాణదుర్గం పోలీస్ స్టేషన్‌లో సీఐకి వైసీపీ నాయకులు ఫిర్యాదు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఎలాంటి ఆధారాలు లేకుండా తిరుమల లడ్డూ వంటి పవిత్రమైన ప్రసాదంపై అపప్రథలు మోపడం దుర్మార్గమైన రాజకీయ సంస్కృతికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. ఇటువంటి అసత్య ప్రచారాల వల్ల భక్తుల మధ్య విభజన ఏర్పడే ప్రమాదం ఉందని, సమాజంలో అశాంతి నెలకొనే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. భక్తుల విశ్వాసాలను దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేసిన కూటమి నాయకులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు పోలీసులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల వైసీపీ కన్వీనర్లు ఐ. సుధీర్, గోళ్ళ సూరి, పాలబండ్ల చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి యర్రంపల్లి కృష్ణమూర్తి, జిల్లా అధికార ప్రతినిధి గోపారం శ్రీనివాసులు, కౌన్సిలర్లు లక్ష్మన్న, పరమేశ్వరప్ప, మునిసిపల్ విభాగం అధ్యక్షుడు మురళి, వైసీపీ నాయకులు గాజుల అంజి, రాజేష్, గంగాధర్, రాము, షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.

# యువకుడు ఉరి వేసుకొని ఆత్మహత్య

**గోరంట్ల ఫిబ్రవరి 2 ప్రభాత వార్త**



ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న రాజేష్.

విద్యాభ్యాసంలో చదువు అర్థంతరంగా ఆగిపోయి ఖాళీగా ఉన్నాను నాకు ఒక ఆటో కొనివ్వాలని తల్లిని డిమాండ్ చేస్తే ప్రస్తుతానికి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నామని కొంత సమయం పోని కొనిస్తానని తల్లి చెప్పిన మాటలకు మనస్థాపం చెంది యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఇలా ఉన్నాయి. పట్టణంలోని కన్యకా పరమేశ్వరి ఆలయం వెనుక ప్రాంతంలో నివాసం ఉండే లేట్ చాకలి వెంకటేష్ రాజేష్ (18) సోమవారం రాత్రి తమ నివాసం లోని పడక గదిలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతుడు రాజేష్ పదవతరగతి పూర్తికా కుండానే చదువు వదిలేసాడని అప్పటినుంచి ఖాళీగా ఉంటూ వస్తున్నాడని కొంతకాలం క్రితం తండ్రి వెంకటేష్ మృతి చెందాడని ప్రస్తుతం రాజేష్ అలనా పాలన తల్లి చూస్తోందని అయితే ఇటీవల కొన్ని రోజులుగా తనకు ఒక ఆటో కొనిస్తే నడుపుకుంటానని తల్లి పై ఒత్తిడి చేస్తూ వస్తున్నాడని ఆర్థిక ఇబ్బందుల వల్ల కొంత టైం పడుతుందని ఎలాగోలా కొనిస్తానని ఆమె చెప్పినప్పటికీ మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నట్లు తల్లి పోలీసులకు చెప్పినట్లు వారు తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకున్నారు. వాస్తవ విషయాలు పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది.

# ఆంధ్రకు మోడీ మొండి చెయ్యి చూపాడు

### కేంద్ర బడ్జెట్ పై అసహనం వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి నరసింహులు

**గోరంట్ల ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**



కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నరసింహులు (ఫైల్‌ఫోటో)

ఇది పెద్దల బడ్జెట్. దేశంలో నిరుద్యోగం రూపాయి పతనం షేర్ మార్కెట్ల పతనం బంగారం ధర పెరుగుదల నిత్యవసర వస్తువుల పెరుగుదల రైతుల సమస్యలు లాంటి ప్రధాన సమస్యలను పట్టించుకోకుండా కేవలం పెద్దల కోసమే కార్పొరేటర్ కోసమే ఈ బడ్జెట్ ప్రవేశపెట్టడం జరిగింది. ఇక మన రాష్ట్రానికి సంబంధించి జాతీయ విద్యా సంస్థలకు నిధులను కేటాయించలేదు విశాఖ రైల్వే జోన్ ఎన్ఐటి ఐఐటి ఐఐఎం ట్రిబుల్ ఐటీ గిరిజన యూనివర్సిటీ సెంట్రల్ యూనివర్సిటీ దుగురాజు పట్నం ఓడరేవు కడప స్టీల్ పోలవరం ప్రాజెక్టులకు ఏమాత్రము నిధులు కేటాయించలేదు అదేవిధంగా విభజన హామీలైనటువంటి వెనుకబడిన జిల్లాల అభివృద్ధి కూడా నిధులు కేటాయించలేదు ప్రత్యేక హోదా ఊసే లేదు మన రాష్ట్రంపై ఆధారపడి పరిపాలిస్తున్న మోడీ మన రాష్ట్రానికి మండి చేయి చూపారు. కావున రాష్ట్ర ఎంపీలు ముఖ్యమంత్రి గారు వెంటనే స్పందించి రాష్ట్రానికి నిధులు రాబట్టవలసిందిగా పెను కొండ కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాము.

# కేంద్ర బడ్జెట్‌కు నిరసనగా ప్రతులు దహనం



బడ్జెట్ ప్రతులను దగ్ధం చేస్తున్న దృశ్యం

**గుత్తి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో జిల్లాకు మొండిచేయి చూపించారని, ఉపాధి హామీ పథకానికి నిధు లను నామమాత్రంగా కేటాయించారని సిపిఎం పార్టీ విమర్శించింది. ఈ మేరకు సోమవారం బడ్జెట్ ప్రతులను అగ్నికి ఆహుతి చేశారు. ఈ సందర్భంగా కార్యదర్శి నిర్మల మాట్లాడుతూ కార్పొరేట్లకు అనుకూలంగా బడ్జెట్ ఉందని, తద్వారా ప్రైవేట్ శక్తులు మాత్రమే ఆర్థికంగా బలపడతాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అశోక్, మల్లేష్, ప్రశాంత్, ఊర్మిళ, జయమ్మ, రాము, తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ బాధితురాలిని పరామర్శించిన నైరుతిరెడ్డి



కుటుంబాన్ని పరామర్శిస్తున్న దృశ్యం

**గుత్తి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

గుత్తి పట్టణంలోని వైకాపా సీనియర్ నాయకుడు గాలి నరసింహారెడ్డి భార్య ఆదిలక్ష్మీదేవిని సోమవారం వైకాపా జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతిరెడ్డి ఆమె గృహంలో పరామర్శించారు. ఇటీవల ఆమెకు ఆపరేషన్ జరిగింది. ఆరోగ్యపరంగా ఆమె త్వరితగతిన కోలుకోవాలని పార్టీ అండగా ఉంటుందని ఈసందర్భంగా ఆమెతెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వరదరాజులు, నరేష్, సీనియర్ నాయకులు రంగారెడ్డి, రంగస్వామి, రామసుబ్బారెడ్డి, దస్తగిరి, రాజశేఖర్‌రెడ్డి, షఫీ, రఘునాథ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా నేత మృతికి వేణురెడ్డి సంతాపం

**లేపాక్షి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

లేపాక్షి మండల పరిధిలోని సిరివరం గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత భాస్కర్‌గౌడ్ ఆదివారం రాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వైకాపా నేత వేణురెడ్డి సోమవారం సిరివరం గ్రామానికి వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాస్కర్‌గౌడ్ మృతి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటన్నారు. మీ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని మృతుడి కుటుంబసభ్యులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమణలు ఉంటే తొలగించండి

**బుక్కపట్నం, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త**



జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న సింగిల్ విండో సింగంశెట్టి చిన్నకృష్ణ

విజయవాడ కరీడర్ నేషనల్ హైవే 342 ప్రక్కన బుక్కపట్నం మరో సమీపంలో ప్రభుత్వ భూమి ఆక్రమణలకు గురైందంటూ వస్తున్న కథనాలపై స్పందించి ఆక్రమ ణలను తొలగించా లని బుక్కపట్నం అధ్యక్షులు సింగంశెట్టి చెన్నకృష్ణ జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ను కోరారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్ నందు ఆయన జిల్లా కలెక్టర్ ను కలుసుకొని వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సర్వేనెంబర్ 1533 లో ఉన్న 80 సెంట్ల జాగాను పరిరక్షించాలని కోరారు. కొందరు స్థలంలో గంగమ్మ దేవాలయం నిర్మాణం నిమిత్తం ఒక సెంటులో పునాది వేయడం జరిగిందని, ఒకవైపు కొద్ది స్థలాన్ని కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు పలువు టీ డీపీ నాయకులు పాల్గొన్నారు.

# మృతి చెందిన వృద్ధురాలి నేత్రాలు దానం

**వజ్రకరూరు, ఫిబ్రవరి 2 (ప్రభాతవార్త)**



రెడ్ క్రాస్ సంస్థ సభ్యులకు నేత్రాలను అందజేస్తున్న కుటుంబ సభ్యులు

మండల కేంద్రానికి చెందిన భాగ్యలక్ష్మీదేవి (70) సోమవారం మృతి మృతురాలి కళ్ళను కుటుంబ సభ్యులు రమేష్, విశ్వనాథ్‌లు రెడ్ క్రాస్ సంస్థకు దానం చేశారు. వారు మాట్లాడుతూ... మా అమ్మ బ్రతికినంత కాలం ఇతరులకు సహాయం చేస్తూ వారి కష్టాలలో అండగా ఉండేదన్నారు. ఎప్పుడు ఎదుటివారి బాధను చూసి వారికి తోచినంత సహాయం చేసేది అన్నారు. దీనిని స్ఫూర్తిగా తీసుకొని ఆమె మృతి చెందిన ఆమె అవయవాలను దానం చేసి మరికొందరి జీవితాలలో వెలుగు నివ్వాలని నేత్రదానాన్ని చేసినట్లు తెలిపారు. డాక్టర్ దినేష్ వారిని అభినందించారు. ప్రతి ఒక్కరూ అవయవ దానం కొరకు ముందుకు రావాలని ఆయన సూచించారు.

# ముగిసిన జ్వాలనంద స్వామి ఆరాధన మహోత్సవాలు

**తాడిమర్రి ఫిబ్రవరి 2 (ప్రభాతవార్త)**



మహోత్సవంలో భక్తులు అన్నదానం చేస్తున్న పిన్నదరి గ్రామస్తులు

మండల పరిధిలోని పిన్నధరి గ్రామములో ఆదివారం రాత్రి నుండి సోమవారం ఉదయం వరకు జ్వాలనంద స్వామి ఆశ్రమంలో మాఘ పౌర్ణమి మహోత్సవములు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వామివారి భక్తులు గురు బిడ్డలు గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు జ్వాలనంద స్వాముల వారి వంశీకులైన వెంకట కృష్ణ నంద స్వామి వారి ఆధ్వర్యంలో ఆరాధన మహోత్సవంలో పాల్గొన్న పెద్దలకు గురు బిడ్డలకు శాలువాలు పూలమాల తో సన్మానించారు. ఆరాధన మహోత్సవానికి వచ్చిన భక్తులకు పిన్నదరి గ్రామ ప్రజలు, యువకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు

